రాగం :　　　　తాళం :　　　　గానం :
రచన : కలగ కృష్ణమోహన్　　　　సంగీతం : కె. రామాచారి

# 59. సకియా

ప॥ సకియా రాదేలనే వనమాలి
ఎదురు చూసి చూసి చూసి చూపులలిసేనే ॥ సకియా ॥

చ॥1 మరులు గొలిపిన వాడు మరచిపోయాడేమి
మనసు తెలిసిన రేడు ప్రాణరమణుడు స్వామీ
నా జాలి తెలిసి తన జాడ తెలపడేమి ॥ సకియా ॥

చ॥2 మొగ్గ తొడిగిన ప్రేమ వాడిపావలెనా
నా మనోహరుడే ఇలా చేయుటే న్యాయమా
వెన్న తిన్న అతని చిత్తమే కఠినమా ॥ సకియా ॥